BHARATH SAMACHAR DIGITAL

8, ఏప్రిల్ 2026, బుధవారం భారత్ సమాచార్

విద్యార్థినిలకు ఉచిత కరాటే శిక్షణ



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: కరాటే బాలికల ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ పీఎం శ్రీ పాఠశాలలో 72 రోజులపాటు విద్యార్థినిలకు ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరాటే మాస్టర్ భిక్షపతి అధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇచ్చిన అనంతరం మంగళవారం వారికి పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య, కరాటే శిక్షకులు భిక్షపతి, ఉపాధ్యాయులు అమూల్య, రేణుక దేవి, పీటీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar